
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శుక్రవారం
20 ఫిబ్రవరి 2026
Follow :



# 18 నెలల్లో 25 కోట్లతో మార్కెట్ కమిటీ అభివృద్ధి

- గత ప్రభుత్వం శిలాఫల కాలకే పరిమితం అభివృద్ధి పేపర్లకు సొంతం
- మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ బాల్‌రెడ్డి



**తాండూరు ఫిబ్రవరి 19(జనంసాక్షి) :** 18 నెలల్లో 25 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం పట్టణంలోని మార్కెట్ కమిటీ లో విలేకర్ల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు మార్కెట్ కమిటికి రాజీనామా చేసిన పట్లోళ్ల బాల్ రెడ్డి గురువారం కమిటి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయఌ మాట్లాడుతూ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో 2024 జులై 8వ తేదిన మార్కెట్ కమిటి చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈనెల 14వ తేది వరకు మార్కెట్ కమిటి చైర్మన్ పదవికి రాజీనామా చేయడం జరిగిందని వేల్లడించారు. తన పదవి కాలంలో తాండూరు మార్కెట్ కమిటి అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. బాధ్యతలు చేపట్టిన కొత్తలో రూ. 5కోట్ల 33లక్షల 98వేల 565ల ఆధాయం ఉండగా దానిని రూ. 10కోట్ల 18లక్షల 37వేల 219ల ఆధాయం పెంచడం జరిగిందని వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 4కోట్ల 25లక్షల లక్ష్యానికి గాను రూ. 6కోట్ల 77లక్షలు సాధించడం జరిగిందన్నారు. అదేవిధంగా డీఎఫ్ నిధులు రూ. 10కోట్లతో యార్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని వివరించారు.అదేవిధంగా మార్కెట్ యార్డులో రూ. 29కోట్లతో 100 షాపులు, కవర్ షెడ్లు, సీసీ రోడ్లు, ప్రహారి నిర్మాణం చేపట్టం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హాయంలో కొత్త మార్కెట్ కమిటి మంజూరుకు, శిలాఫలాకాలకే పరిమితం కాగా.. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహాకారంతో కొత్త మార్కెట్ యార్డు నిర్మాణం చేపట్టం జరిగిందని తెలిపారు. రైతులకు కోర్టులో కేసు వేసినా కూడా సంప్రదింపులు చేసి 6నెలల్లో పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇంకా రూ. 43 కోట్లు అవసరం ఉండగా రూ. 15 కోట్ల, 5లక్షలు టెండర్ దశలో ఉన్నాయని తెలిపారు. వేవ్ బ్రిడ్జి, సబ్ స్టేషన్, 82 దుకాణాలు, ప్రహారి నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ 18నెలల కాలంలో రైతులతో పాటు వ్యాపారులకు, హామాలి కార్మికుల అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. 2007-08 నుంచి 2024-25వరకు మార్కెట్ కమిటి కార్యాలయంలో ఇస్తున్న ఫించన్ పేమెంట్‌కు సంబంధించి రూ. 6కోట్ల ఫెన్షన్ రియంబర్స్ మెంట్ రావాల్సి ఉందని తెలిపారు. తనకు మార్కెట్ కమిటిగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి, సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఉన్నారు.



## డ్రైనేజీ మురుగునీటిలో కూర్చొని


# కాంగ్రెస్ నాయకుల నిరసన

### ఏండ్లు గడుస్తున్నా డ్రైనేజీ సమస్య తీరడం లేదని ఆవేదన

**సికింద్రాబాద్(జనంసాక్షి);** ఏండ్లు గడుస్తున్నా డ్రైనేజీ సమస్యను తీర్చడం లేదని పేర్కొంటూ కాంగ్రె స్ డివిజన్ ప్రెసిడెంట్ ఐత చిరంజీవి మురుగునీటి వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ సనత్ నగర్ నియోజకవర్గం పరిధిలోని పద్మారావునగర్ గాంధీ ఆసుపత్రి వెనుక కెఎఫ్‌సి సమీపంలో గత పది సంవత్స రాలుగా డ్రైనేజ్ ఓవర్‌ఫ్లో సమస్య తీవ్రంగా ఉందని కాంగ్రెస్ పార్టీ బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు ఐత చిరంజీవి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం ప్రధాన రహదారిపై మురుగునీరు ప్రవహిస్తూ దుర్వాసనతో స్థానిక కాలనీ వాసులు,బాటసారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలి పారు. అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూఆయనరహదారిపై పారుతున్న డ్రైనేజ్ మురుగునీటిలో కూర్చొనిఆందోళనచేపట్టారు. రూ.45 లక్షల వ్యయంతో డ్రైనేజ్ పనులకు స్థానిక ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి 20 రోజులు గడిచినా పనులు ప్రారంభం కాలేదని విమర్శించారు. పలుమార్లుఅధికారులదృష్టికి తీసుకెళ్లినా ఖజానాలో నిధులు లేవని,బడ్జెట్ కేటా యిం పులు లేవని సాకులు చెబుతున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులను సజావుగా ముందు కు తీసుకెళ్తున్న వేళ, కొందరు అధికారులు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు అనుకూలం గా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఈ విషయాన్ని ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా చూస్తామని తెలిపారు. వెంటనే డ్రైనేజ్ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆర్.కృష్ణ, గుంటి శ్యామ్, నస్రీన్,షాహిదా బేగం, దీపిక,సాయిసందీ ప్, ఎస్.కె.అయూబ్ పాల్గొన్నారు.

# కుంటలను మింగేస్తున్న తిమింగలాలు

- అధికారుల అండతోనే మాజీ ప్రజాప్రతినిధి భూదందా!
- రంగారెడ్డి జిల్లాలో రెండకరాల 'బచ్చలి కుంట' మాయం
- పట్టా పేరుతో శిఖం భూమిని చదును చేసిన మాజీ ఎంపీటీసీ
- చర్యలు తీసుకోవాల్సింది పోయి.. 'మరమ్మతులు చేసుకోమని' సలహాలిస్తున్న అధికారులు!



➤ మెయిన్‌లో..

## దక్షిణ మధ్య రైల్వే రక్షణ దళం భద్రత బలోపేతానికి పటిష్ట చర్యలు

- ఆపరేషన్ యాత్రి సురక్షలో 40 నేరస్థుల అరెస్టు
- రూ.22.05 లక్షల దొంగతన ఆస్తులు రికవరీ

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 18 (జనంసాక్షి):** రైల్వే రక్షణ దళం (ఆర్‌పీఎఫ్) భద్రత బలోపేతానికి పటిష్ట చర్యలు చేపట్టింది. ఈ ఏడాది జనవరిలో ఆర్‌పీఎఫ్ పోలీసులు పలు ప్రత్యేక ఆపరేషన్ల ద్వారా మంచి ఫలితాలు సాధించారు. ఆపరేషన్ యాత్రి సురక్షలో 40 మంది నేరస్థులను అరెస్టు చేసి, 41 కేసులు నమోదు చేసి రూ.22.05 లక్షల విలువైన దొంగతన ఆస్తులను రికవరీ చేశారు. ఆపరేషన్ అమానత్‌లో ప్రయాణికులు పోగొట్టుకున్న వస్తువులను తిరిగి అందించడంలో సహాయం చేసి, రూ.1.05 కోట్ల విలువైన 351 వస్తువులను యజమానులకు అప్పగించారు. ఆపరేషన్ నార్కోస్‌లో రైళ్ల ద్వారా అక్రమంగా రవాణా చేస్తున్న రూ.38.83 లక్షల విలువైన గంజాయిని పట్టుకుని 11 మందిని అరెస్టు చేసి సంబంధిత అధికారులకు అప్పగించారు. ఆపరేషన్ నన్హే ఫరిస్తేలో వివిధ కారణాల వల్ల తప్పిపోయిన లేదా కుటుంబాలకు దూరమైన 126 మంది బాలబాలికలను (105 బాలురు, 21 బాలికలు) గుర్తించి రక్షించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగించారు. ఆపరేషన్ సతర్క్‌లో రైళ్లలో అక్రమంగా రవాణా చేస్తున్న రూ.1,65,505 విలువైన మద్యాన్ని స్వాధీనం చేసుకుని 3 మందిపై 4 కేసులు నమోదు చేశారు. ఆపరేషన్ ఉపలబ్ధ్‌లో దళారుల మోసాలను అరికట్టి 15 మంది దళారులను అరెస్టు చేసి 15 కేసులు నమోదు చేసి రూ.1,49,917 విలువైన 69 టిక్కెట్లను స్వాధీనం చేసుకున్నారు. సీసీటీవీ టెక్నాలజీ ఉపయోగించి నలుగురు నేరస్థులను పట్టుకుని రూ.8,03,000 విలువైన ఆస్తులను రికవరీ చేశారు. ఆపరేషన్ రైల్ సురక్షలో రైల్వే ఆస్తులకు నష్టం కలిగించే వారిపై చర్యలు తీసుకుని 31 కేసులు నమోదు చేసి రూ.4,06,064 విలువైన ఆస్తులను రికవరీ చేశారు.

## తెలంగాణ నుండి ఖాళీ అవుతున్న

# రాజ్యసభ సీట్లు బీసీలకు ఇవ్వాలి

- టిఆర్‌పి రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి : బొంగు వెంకటేష్ గౌడ్



**హయత్ నగర్, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రం నుండి ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ సీట్లలో బీసీలకు అవకాశం కల్పించాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి, ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ బొంగు వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనునిత్యం ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలు ఇద్దరు సామాజిక న్యాయం, కులగణన అని రాజ్యాం గం చేత పట్టుకొని మాట్లాడుతున్న మీరు రాజ్యసభ సీటులో బీసీలకు అవకాశం కల్పించాలి వారిని కోరారు. పూలే, అంబేద్కర్, భారత రాజ్యాంగం మీద నడుస్తున్నామన్న దానికి గీటురాయని పెద్దల సభలోకి బీసీలకు రాజ్యసభ సీటు అవకాశం కల్పించాలని తెలంగా ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ప్రజా పాలన అని చెబుతున్న రేవంత్ రెడ్డి సర్కార్ తెలంగా ణ రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న బీసీలకు రాజ్య సభ స్థానాలు కల్పించాలని, అప్పుడే తెలంగాణలో 65% ఉన్న బీసీలకు న్యాయం చేసినట్లు అవుతుందని అన్నారు. అగ్రవర్ణాలైనా రెడ్డి, వెలమ, కమ్మలకు ఆ స్థానాలు కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీని నడి బజార్లో దోషిగా నిలబెడతామాని సామాజిక హంతకులుగా కాంగ్రెస్ పార్టీ కి ముద్ర వేస్తామని వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికే తెలంగాణలో తరతరాలుగా అగ్రకుల దొరల చేతిలో మోసపోతూ, గోస పడుతున్నామని అందుకని వచ్చే ప్రతి అవకాశంలోనూ అన్నీ రంగాలలో బీసీల అవకాశాల కోసం నిరంతరము తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోరాటం చేస్తుందని వారు తెలియజేశారు.

# చిట్టిగిద్ద గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవ, కళ్యాణోత్సవం..!!



**నవాబుపేట్, (జనంసాక్షి):** శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నవాబుపేట్ మండల పరిధిలోని చిటిగిద్ద గ్రామంలో గురువారం నుండి శుక్రవారం వరకు శ్రీ వినాయక, శ్రీదేవి, భూదేవి,సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఉమ్మెత్త పీఠాధిపతులు పూజ్యశ్రీ వెంకట దాస్ ఆశీస్సులతో ఆలయం పూజారి రవికుమార్ అంతరిచే జరపబడుతు న్నటువ ంటి గ్రామ సర్పంచ్ పోతురాజు శ్రీధర్ రావు, ఉప సర్పంచ్ అనసూయ రంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో మొట్టమొదటి రోజు 19వ తేదీన స్వామి వారు సుప్రభాతంతో నిత్య పూజ, నవగ్రహ శాంతి పూజ, గద్వారాణం, గోవులు, గిరి ప్రదర్శన. శటస్థల బ్రహ్మ శ్రీ శ్రీ శివయోగి శివచార్యులు తంగేడి పల్లి పీఠాధి పతుల ఆధ్వర్యంలో. మానస పూజ,భజన కార్యక్ర మాలు స్వామివారి సుప్రభాతంతో మేలుకొలుపు హనుమాన్ చందనాధారాలు స్వామి వారాల నిత్యాభి షేకం. శ్రీ పూజ వెంకట దాసు రావు ఆధ్వర్యంలో గీత జ్ఞాన యజ్ఞం ఆలయం పూజారి రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గీత యజ్ఞంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ పోతురాజు శ్రీధర్ హింస దంపతు లు, మురళి, సాయి కుమార్, శివకుమార్, సత్యనారా యణ, మహేందర్, రవీందర్, దంపతులు పాల్గొన్నారువికారాబాద్ గీత వాహిని బృందం ఇతర గ్రామాల గీత భక్తులచే సమూయ సంపూర్ణ భగవద్గీత పారాయణం. విష్ణు సహస్రనామ పారాయణం



హనుమాన్ చాలీసా పారాయ ణం జరుపబడును. మహనీ యుల ప్రవచనలు ఉమ్మె త్తల వెంకట దాస్, నాగభూ షణం, రఘునాథరావు, అంజిరెడ్డి, రఘు పంతులు, నరసింహారెడ్డి, తీర్థం ప్రార్థనలు. పల్లకి సేవ 20వ తేదీ శుక్రవారంనాడు అభిషేకాలు చిట్టి గిద్ద గ్రామ చివరిలో ఉన్నటువంటి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి వివిధ గ్రామాల నుండి ప్రజలు హాజరై రజక్ కార్యక్రమాలు చేపట్టాల నిశ్రీదేవి, భూదేవి, సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ 12 గంటల నుండి రెండు గంటల వరకు మహనీయుల ప్రవచనాలు, భాస్కరయోగి ఆధ్యాత్మి కవేత్త, తీర్థం ప్రసాదాలు తదుపరి సంస్కృతిక కార్యక్రమాలు. స్వామి వారి రథోత్సవము చిట్టికి ఇద్దా



ం హనుమాన్ దేవాలయం నుండి గ్రామ ప్రదక్షణ లతో శ్రీ వెంకటేశ్వర దేవాలయం వరకు జరుగు తాయని అర్చకులు రవికుమార్ తెలిపారు. రెండు రోజులపాటు రాకమచర్ల సంకిర్త భజన క్రమాలు, నవాబు పేట్,వెల్వర్తి, ఎత్రాజ్పల్లి, ఆర్కతల, యావ పూర్, చీమలదరి, మాదిరెడ్డిపల్లి, మీనపల్లి, దాతా పూర్, లింగంపల్లి ఎల్లకొండ, శంకర్పల్లి, మాలిం గాపురం ,టంగాటూర్ పూలపల్లి,మోకిలా నారే గూడెం, వికారాబాద్, అక్నాపూర్, అత్తాపూర్, చించల్పేట్, కేశవ్పల్లి, నాగిరెడ్డిపల్లి, గొల్లపల్లి, మునిదేవుని పల్లి, దేవరంపల్లి, మదనపల్లి , వివిధ గ్రామాల భజన భక్తులు పాల్గొని రాకమచర్ల సంకీర్త భజన నిర్వహించారు.ఆయన తెలిపారు. శ్రీ వెంక టేశ్వర దేవస్థానం చిట్టిగిద్ద గ్రామం ప్రజలు రెండు రోజులు ప్రతి ఒక్కరూ ఆలయం కు హాజరై పూజ కార్యక్రమంలో పాల్గొని అందరూ హాజరుకావాలని గ్రామంలోని ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాలు అందరూ హాజరుకావాలని ఆలయం కమిటీ సభ్యులు గ్రామం పెద్దలు సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు వివిధ పార్టీ నాయకులు గ్రామంలోని ప్రతి ఒక్కరూ అమ్మలు అక్కలు అన్నలు యువజన సంఘాల నాయకులు అందరూ ఏకమై వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవాన్ని చేయాలని కోరుతున్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



**కేశంపేట, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని షాద్ నగర్ పతాంజలి యోగ సమితి వ్యవస్థాపక అధ్యక్షు లు పానుగంటి శశిధర్ అన్నారు. షాద్ నగర్ పట్టంలోని పతాంజలి యోగా కేంద్రంలో మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన పాలాది శ్రీనివాస్, పులి శ్రీకాంత్, కాడెమోని నాగేష్ లకు అసిస్టెంట్ యోగ శిక్షకులుగా శశిధర్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమ ంలో పతాంజలి యోగ సమితి ప్రభారి సూరం రామయ్య, కిసాన్ ప్రభారి కరుణాకర్, న్యాయ ప్రభారి ప్రకాష్ పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారంతోనే తల్లి బిడ్డ క్షేమం

### 24వ వార్డు కౌన్సిలర్ పోలీస్ బాలకృష్ణారెడ్డి



**తాండూరు ఫిబ్రవరి 19(జనంసాక్షి):** పౌష్టిక ఆహారంతోనే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని 24వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ పోలీస్ బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 24 వార్డు అంగన్వాడి కేంద్రంలో నూతనంగా గెలుపొందిన 24 వ వార్డు కౌన్సిలర్ పోలీస్ బాలకృష్ణారెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో బాలింతలకు సమయానికి పౌష్టిక ఆహారం అందజేయాలని అన్నారు. పౌష్టిక ఆహారంతోనే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో అంగన్వాడి టీచర్ భాగ్యమ్మ, ఆర్ పి శ్రీదేవి, ఆయమ్ములు ఇంతియాజ్, అంజమ్మ ,తదితరులు ఉన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**కేశంపేట, (జనంసాక్షి) :** మండల పరిధిలోని పాపిరెడ్డి గుడా గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్య, ఉప సర్పంచ్ తాండ్ర జ్యోతి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు లక్ష్మీనారాయణ, తాండ్ర రమేష్ రెడ్డి, పర్వతాలు, నర్సింహులు, యాదయ్య, కె. నర్సింలు, సురేష్, నందు, రవి, శ్రీను, నరేందర్, ప్రవీణ్, చిన్న, చత్ర పతి శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి హాజరైన తాజా మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో హరే కృష్ణ ఆసుపత్రి ఆధ్వర్యం లో నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరానికి మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశా లలో ఉచిత దంత వైద్య చికిత్సను చేయడం సంతోషకరమన్నారు. ముఖ్యం గా దంత సమస్యతో 90 శాతం మంది బాధపడుతున్నారని అలాంటి సమస్య పరిష్కారం కోసం వైద్యులు మన దగ్గరికి రావడం అభినందనీ యమ న్నారు. అనంతరం దంత వైద్య నిపుణులు డాక్టర్ హరి మాట్లాడుతూ నేటి బాలలు దంత సంరక్షణ కోసం తీసుకోవలసిన పలు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు కిషన్ నాయక్, హరే కృష్ణ హాస్పిటల్ డాక్టర్లు గణేష్, అనూష, మౌనిక, పూజిత, మనోజ్, రాహుల్ స్థానిక నాయకులు భాను ప్రకాష్, సంతోష్, ప్రవీణ్, ఖయ్యూం, సునీల్ రెడ్డి, చంద్రకళ, శైలజ పాల్గొన్నారు.

## తాండూరు బ్రదర్స్‌గా..బుయ్యని సోదరులు

### స్వల్పకాలంలోనే.....ప్రజల మన్ననలు

### నియోజకవర్గంలో బుయ్యని సోదరులకు ఆదరణ

### రెండేళ్లకాలం ...ప్రజలలో చేరగని ముద్ర





**తాండూరు ఫిబ్రవరి 19(జనంసాక్షి):** తాండూరు బ్రదర్స్ గా బుయ్యని సోదులు స్వల్ప కాలంలోనే ప్రజల మన్ననలు పొందుతున్నారు. నియోజకవర్గం లోని నాలుగు మండలాల్లో బుయ్యని సోదరులకు ఆదరణ లభిస్తుంది. ప్రజల్లో చెరగని ముద్రను సొంతం చేసుకున్నారు.ఆప్యాయతతో పలకరిస్తూ చిరునవ్వుతో. చెరదిస్తారు.అపదలో అండగా సహాయంలో చేయుతగా బుయ్యని సోదరులు నిలిచారు. పెదప్రజల కష్టాలను గుర్తించి సహాయం అందజేస్తారు. ఆపద సమయంలో ఆదుకునే గొప్ప మనసున్న నేతలుగా బుయ్యని బ్రదర్స్.రెండేళ్ల కాలంలోనే ప్రజల్లో చరగని ముద్రను సొంతం చేసుకున్నారు.ఎన్నికలు ఎవైనా విజయం సోంతం అవుతు న్నాయి.నియోజకవర్గ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటు అన్ని సమస్యలను పరిష్కరిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయం తో అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తున్నారు. ఎలాంటి సమస్య అయిన ఇట్టే పరిష్కరించి పరిష్కార మార్గం చూపుతున్నారు. రాజకీయ రంగంలో క్రీయశీలక పాత్ర పోషిస్తూ నాయకులకు వ్యాపారవేత్తలకు అండగా ఉంటున్నారు. అనారోగ్యానికి గురై ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం అందజేసి ఆదుకుంటు న్నారు. యువతకు చేతోడు వాతోడుగా ఉంటూ తమ కాళ్లపై తాము నిలబడే విధంగా కృషి చేస్తున్నారు. యువత అన్ని రంగాల్లో రాణించాలని అనేక మార్గాలు చూపుతు న్నారు. అదేవిధంగా పట్టణ అబివృద్ధి కీ శాయశక్తులా కృషి చేస్తూ దృష్ట శక్తులను దూరం పెడుతున్నారు.నియోజకవర్గ అబివృద్ధి కి నిదుల వరద తో అబివృద్ధి బాటలో నడిపిస్తున్నారు. దీంతో నియోజకవర్గ ప్రజలు బుయ్యని సోదరులకు కృతజ్ఞతతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. దటీజ్ బుయ్యని బ్రదర్స్ అంటూ ప్రశంసల జల్లులు కురిపించారు.

## వీధి దీపాల ఏర్పాటు



**కేశంపేట, (జనంసాక్షి) :** మండల పరిధిలోని నిర్ధవెల్లి గ్రామ నాలుగవ వార్డులో గ్రామ ఉప సర్పం చ్ సపురా ఆమేర్ వీధి దీపాలను ఏర్పాటు చేయిం చారు. కాలనీ లో వీధి దీపాలు లేక ప్రజలు ఇబ్బం దులు ఎదుర్కొనటాన్ని గుర్తించిన ఉప సర్పంచ్ తన సొంత ఖర్చులతో ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేయిం చామన్నారు. సమస్యను పరిష్కరించిన ఉపసర్పంచ్ సపురా ఆమేర్ కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో వార్డు సభ్యులు చంద్రయ్య, నాయకులు బద్రుద్దీన్, హుస్సేన్, సిరాజుద్దీన్, నసీరుద్దీన్, అజహర్ , గయాజ్ పాల్గొన్నారు.

## శ్రీ పాండురంగ స్వామి ఆశీస్సులతో సర్వం సుభిక్షంగా ఉండాలి

### 24వ వార్డు కౌన్సిలర్ పోలీస్ బాలకృష్ణారెడ్డి

**తాండూరు ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** శ్రీ పాండురంగ స్వామి ఆశీస్సు లతో సర్వం సుభిక్షంగా ఉండాలని 24వ వార్డు కౌన్సిలర్ పోలీస్ బాలకృష్ణారెడ్డి పేర్కొన్నారు. గురువారం తాండూరు పట్టణం 24వ వార్డులో కొలువదిరిన శ్రీ పాండురంగ స్వామి ఆలయంలో ఆలయ 31వ వార్షికోత్సవం సందర్భంగా 24 వ వార్డు కౌన్సిలర్ పోలీస్ బాలకృష్ణారెడ్డి దంపతులు ఆలయంలో కొలువుదిరిన పాండు రంగ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆలయ ధర్మకర్తలు మేడిశెట్టి చంద్రకళ జగన్నాథం దంపతుల చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 24వ వార్డు కౌన్సిలర్ పోలీస్ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో పాండురంగని కొలిస్తే సకల శుభాలు కలుగుతాయని తెలిపారు. అనం తరం ఆలయ అర్చకులు వేదమంత్రాలు పటిస్తూ తీర్థప్రసాదులు అంద జేశారు. తలపెట్టిన కార్యక్రమాల్లో విజయం చేకూరాలని ఆశీర్వదిం చారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.



# ఛత్రపతి శివాజీ పోరాట ప్రతిమ స్ఫూర్తిదాయకం

## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు




**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** హిందూ స్వరాజ్య స్థాపకుడు, ధర్మ రక్షకుడు, అపార ధైర్యసాహసాలకు ప్రతీక అయిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే అత్తాపూర్ శోభాయాత్రలో నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి జయంతి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ధర్మ రక్షకుడిగా హిందూ సామ్రాజ్య స్థాపన చేసి అమరుడైన శివాజీ పోరాట ప్రతిమ నేటి యువతకు స్ఫూర్తిదాయకమని, నేటి యువత ఆయన మార్గంలో నడవాలని కోరారు. కిస్మత్పూర్ చౌరస్తా వద్ద శివాజీ మహారాజ్ చిత్రప టాని కి పూలమాలవేసి నివాళులర్పించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ ఉపసర్పంచ్ నీరుడు శేఖర్ ముదిరాజ్, ఈ కార్యక్రమంలో మహాలింగం గౌడ్, అధ్యక్షుడు మహేష్ యాదవ్, నరేష్ యాదవ్, మాజీ కార్పొరేటర్ ప్రశాంత్ నాయక్, తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో చత్రపతి శివాజీ మహారాజ్ 396 జయంతి ఉత్సవాల కార్యక్రమం బిజెపి సీనియర్ నాయకుడు జి బాబురావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోల్కొండ పోచంపల్లి జిల్లా ఇన్చార్జ్ శ్రీధర్ పాల్గొని పూలమాల వేసి జయంతిని నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎన్ రవి. పి రవీందర్ స్వామి, ఈ. వేణుగోపాల్, గుడిసె యాదయ్య, పవన్ రాజ్, డి. యాదగిరి వై హరగోపాల్ కవిత సందీప్ సునీల్, రాకేష్, శశి, అరుణ్, సురేష్, జ్ఞానేశ్వర్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు. మణికొండ డివిజన్లోని మణికొండ క్వార్టర్స్ వద్ద బిజెపి నాయకులు బి శివకుమార్, శ్రీనివాస్ శేఖర్ చిన్న కిరణ్‌ల ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మణి కొండ బిజెపి అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు చిలుకూరి బీరప్ప, నాయకులు సిద్దప్ప, వినోద్, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పుప్పలగూడ గ్రామంలో శివాజీ జయంతి వేడుకలు గుట్టమీది నరేందర్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు సందర్భంగా చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కిరణ్, సుమన్, అనతురావు, మహేష్, వి .సత్యనారా యణ, మహేష్, సచిన్, ప్రవీణ్ పాల్గొన్నారు.



## పాలనపరంగా ప్రత్యేక అధికారి నియామకం



**షాబాద్, ఫిబ్రవరి 19(జనంసాక్షి) :** ప్రజలకు పాలన సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పాలన సులభతరం కొరకు షాబాద్ మండల ప్రత్యేక అధికారిగా వెంకటనారాయణ పిడి మెస్మ గురువారం బాధ్యతలు చేపట్టారు. మండల ప్రజా పరిషత్ అధికారి లేకపోవడంతో వారి స్థానంలో ప్రత్యేక అధికారి విధులు నిర్వహిస్తారని ఎంపీడీవో అపర్ణ తెలిపారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే పర్యటన



**కేశంపేట, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** మండలంలోని వివిధ గ్రామాలలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్టు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సంతాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు, పాటిగడ్డ గ్రామ వాగుపై బ్రిడ్జి నిర్మాణం, మండల కేంద్రం నుండి చౌలపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై బ్రిడ్జ్ నిర్మాణం, బోదునం పల్లిలో కల్వర్టు నిర్మాణం, నిర్దవెళ్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు, సీసీ రోడ్డు నిర్మాణం, కాకునూరు శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయం వద్ద సిసి రోడ్డు, తదితర అభివృద్ధి పనులలో ఎమ్మెల్యే పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమా నికి వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేయాలని వీరేష్ కోరారు.

## మండలంలో ఘనంగా శివాజీ జయంతి



**మర్పల్లి ఫిబ్రవరి 19 (జనంసాక్షి)** గురువారం శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా మర్పల్లి మండల పరిధిలోని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని కుడుగుంట గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు శివాజీ మహారాజ్ చేసిన సేవలు మరువలేనివి అని అన్నారు. చత్రపతి శివాజీ పేరు భారత దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన గొప్ప పేరు అని అన్నారు. ఈ పేరు వింటేనే భారతావని పులకరించి పోతుందన్నారు. మొగులుల దాడుల నుంచి హిందూ మతాన్ని రక్షించిన ఘనత ఈ మరాఠా యోధునికే దక్కుతుంది అని, యుద్ధంలో గెలుపు తప్ప ఓటమి ఎరగని యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేఖర్, ప్రవీణ్, నాగేష్, జనార్దన్, పెంటయ్య, ప్రవీణ్, ప్రసాద్, లక్ష్మయ్య, పాల్గొన్నారు.

## శివాజీ జీవితం స్ఫూర్తిదాయకం

- మండల సర్పంచ్ సంఘం ఉపాధ్యక్షుడు వెంకటేష్ గౌడ్
- ఘనంగా గ్రామాలలో ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలు, ర్యాలీలు



**మొయినాబాద్, ఫిబ్రవరి19, (జనంసాక్షి):** ఛత్రపతి శివాజీ జీవితం స్ఫూర్తిదా యకమని మండల సర్పంచ్ సంఘం ఉపాధ్యక్షుడు ఎల్లని వెంకటేష్ గౌడ్, మొయినాబాద్ ఎస్సై వెంకన్న, కనకమామిడి సర్పంచ్ దివ్యమురళీధర్‌రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాన్ని పురస్కరిం చుకొని సజ్జన్పల్లి మరాఠి సంఘం సభ్యులు జనార్ధన్ రావు ఆధ్వర్యంలో కేతిరెడ్డిపల్లి చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. అదే విధంగా బాకారం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు మండల సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీని స్ఫూర్తిగా తీసుకొని యువత సన్మార్గంలో నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాకారంలో బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, నవీన్, దయాకర్, గ్రామ మాజీ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, శేఖర్, మహేష్, రవిగౌడ్, అల్లూరి శ్రీనివాస్, సజ్జన్పల్లి చౌరస్తాలో ఆయా గ్రామాల సర్పంచ్ లు కేతిరెడ్డిపల్లి గోడుగు యాదయ్య, కనకమామిడి దివ్యమురళీధర్‌రెడ్డి, అప్పారెడ్డి గూడ పద్మఅశోక్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు కరణ్, జనార్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సరసమైన ధరల్లో నాణ్యమైన వైద్యం అందించాలి: పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను సరసమైన ధరల్లో అందించి పేదలను ఆదుకునే దిశగా తప్పకుండా కృషి చేయాలని రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం శంషాబాద్ జోన్ రాళ్లగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏబీవీ "రిలైఫ్" సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శంషాబాద్ పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో ఆధునిక సౌకర్యాలతో ఆసుపత్రిని ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో నాణ్యతతో కూడిన వైద్య సేవలను అందుబాటు ధరల్లో అందించడం అవసరమని, ముఖ్యంగా నిరుపేదలకు తక్కువ ఖర్చుతో ఉత్తమ చికిత్స అందించేలా ఆసుపత్రి వైద్య బృందం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. శంషాబాద్ మండల ప్రజలందరూ ఈ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చెట్టిపల్లి ఆనంద్ కుమార్, డాక్టర్ భార్గవి శివర్చక , డాక్టర్ ఫ్రాంక్ మోహన్, డాక్టర్ కిరణ్ పై, జిల్లా మాజీ డీసీసీబీ డైరెక్టర్ బుర్కుంట సతీష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్, బైతి శ్రీధర్, బుక్క ప్రవీణ్, నాన్నవాళ్ల కుమార్ యాదవ్, మాజీ సర్పంచి సునిగంటి సిద్దులు, మాజీ కౌన్సిలర్లు కొనమళ్ళ శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు దీప మల్లేష్ ముదిరాజ్, కోడిగంటి చంద్రారెడ్డి, దూడల సుధాకర్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, చేవెళ్ల ప్రసాద్, సల్వేంద్రి వెంకట్ రెడ్డి, చిన్న గండు రాజేందర్, మంచర్ల శ్రీనివాస్, గుంటి చరణ్, జయసింహా, రమేష్ పరంధా ములు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదినం సందర్భంగా వెయ్యి మంది మహిళలకు చీరల పంపిణీ

**సికింద్రాబాద్ (జనంసాక్షి):** మాధవరం కృష్ణారావు జన్మదినాన్ని పురస్కరిం చుకొని అస్మత్‌పేట్ ఎస్సీ బస్తిలో కొత్తగా ఏర్పడిన 264వ డివిజన్‌లో గురువారం సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓల్డ్ బోయిన్పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం వెయ్యి మంది నిరుపేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్ బాయ్, కార్యదర్శి హరినాథ్, కర్రె జంగయ్య, గద్దం నర్సింగ్ రావు, బుర్రి యాదగిరి, మట్టి శ్రీనివాస్, లలిత గౌడ్, ఖదీర్ బాయ్ తదితరులు పాల్గొన్నారు. డివిజన్ సీనియర్ మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నవాబుపేట్ మండల కేంద్రంలోని ఘనంగా చత్రపతి శివాజీ ర్యాలీ..!!

### ముఖ్య అతిథులుగా హాజరైన మండల డిప్యూటీ తాసిల్దార్ నవీన్ రెడ్డి



**నవాబుపేట్ (జనంసాక్షి):** నవపేట్ మండల కేంద్రంలోని మాణిక్య ప్రభు ఆలయంలో చత్రపతి శివాజీ జన్మదినం సందర్భంగా నవాబ్పేట్ గ్రామసర్పంచ్ గాజుల గూడెం నరసింహారెడ్డి, మండల డిప్యూటీ తాసిల్దార్ నవీన్ రెడ్డి, గ్రామసర్పంచి నరసింహారెడ్డి, దాతపూర్ సర్పంచి మాలిష్ బలంత్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రామిరెడ్డి, మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్, మండల సీనియర్ నాయకుడు కాంధాడా నాగిరెడ్డి, దాతాపూర్ మాజీ ఉపసర్పంచ్ భోజిరెడ్డి, కేశవల్లి సర్పంచ్ మాణిక్యం, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ శేఖర్, ఎత్రాజ్పల్లి సర్పంచి జగన్ రెడ్డి, ఎస్సై పుండ్లిక్, మండల బిజెపి అధ్యక్షుడు చంద్రకాంత్, వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సారా జగన్, మండల కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, మాణిక్య ప్రభు అర్చకులు కళ్యాణ్ రావు, అరవిందు, మండల కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మాణిక్య ప్రభు మందిరం నుండి ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మాణిక్య ప్రభు మందిరం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు, అక్కడినుండి బస్టాండ్, మెయిన్ రోడ్డు చౌరస్తా లో ఘనంగా ర్యాలీ నిర్వహిస్తూ డీజే సౌండ్లు, జెండా కార్యక్రమాలు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి నవాబుపేట్ పోలీస్ స్టేషన్ ఎస్సై పుండ్లిక్ సిబ్బంది బందబస్తు నిర్వహించారు. చత్రపతి శివాజీ మహారాజ్ అనగానే ఓ గొప్ప పోరాట యోధుడు గుర్తుకువస్తారు. శక్తిమంతులైన మొగలాయి రాజులను తన యుద్ధ తంత్రాలతో వణికించిన అద్వితీయమైన యుద్ధ నైపుణ్యమే గుర్తు కొస్తుంది., ఆయన భారతీయ సామాజిక ముఖచిత్రాన్ని మార్చిన ఓ గొప్ప విప్లవకారుడిగా కూడా చరిత్రలో నిలిచిపోయారు. ఆయన పాలనలో నెలకొన్న సామాజిక సమానత్వం, రైతు సంక్షేమం, పారదర్శకతను మహాత్మా జ్యోతి బాపూలే, డా.బి.ఆర్.అంబేద్కర్ వంటి మహనీయులు అత్యంత లోతుగా విశ్లేషించారు. శివాజీ మహారాజ్‌లోని బహుముఖ ప్రజ్ఞ, సామాజిక దృక్పథం నేటికీ ఆదర్శంగా ఉంది. చరిత్రను కేవలం యుద్ధాల కోణంలో చూస్తే శివాజీ ఒక వీరుడు. సామాజిక న్యాయం కోణంలో చూస్తే ఆయన ఒక యుగపురుషుడు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం, రైతుల శ్రేయస్సు కోసం ఆయన నిర్మించిన 'స్వరాజ్యం' నేటి ఆధునిక ప్రజాస్వామ్యానికి పునాది. 19వ శతాబ్దంలో శివాజీ మహారాజ్ అసలు చరిత్ర మరుగున పడిపోతున్న తరుణంలో, మహాత్మా జ్యోతిబాపూలే దానిని వెలుగులోకి తెచ్చారు. శివాజీ వారసత్వాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి మొదటిసారిగా జయంత్యుత్సవాలను నిర్వహించారు. రైతులను దోపిడీ చేసే దళారులను (జమీందార్లు) శివాజీ నిర్మూలించారు. వారికి ప్రయోజనం కలిగే విధంగా ప్రభుత్వ విధి విధానాలు రూపొందించి పాలకులకు, దుక్కిదున్నే వారికి అనుసంధానంగా నిలిచారు. రైతులకు విత్తనాలు, ఎద్దులు, రుణాలు అందించారు. కరువు సమయంలో పన్నులను నిలిపివేశారు. అలాగే వ్యవసాయ కార్మికులను, రైతులను ఏకం చేసి, భూస్వామ్య వ్యవస్థను (వతందారీ) వ్యతిరేకించి, సామాన్యుల రాజ్యాన్ని శివాజీ స్థాపించారని పూలే విశ్లేషించారు. శివాజీని ఒక ఆదర్శ పాలకుడిగా, అణగారిన వర్గాల విముక్తి ప్రదాతగా బాబాసాహెబ్ అంబేద్కర్ గౌరవించారు. అంటరానితనానికి వ్యతిరేకంగా 1927లో జరిగిన చరిత్రాత్మక మహద్ సత్యాగ్రహ వేదికపై శివాజీ చిత్రపటాన్ని ఉంచడం ద్వారా, ఈ పోరాటం శివాజీ ఆశయాల కొనసాగింపు అని అంబేద్కర్ చాటి చెప్పారు. తన 'జనత' పత్రికలో (1930-40 మధ్య) అంబేద్కర్ రాసిన వ్యాసాల ప్రకారం శివాజీ సైన్యంలో కులవివక్షకు తావు లేదు మహార్, మాంగ్ వంటి అణగారిన వర్గాలవారు సైన్యంలో, కోటల రక్షణలో కీలక బాధ్యతలు నిర్వహించారని అంబేద్కర్ ఉదాహరణలతో వివరించారు. సైన్యం కోసం కఠినమైన నైతిక నియమాలను శివాజీ ఏర్పాటు చేశారు. మహిళల పట్ల గౌరవంగా వ్యవహరించేటట్టు నిబంధనలు రూపొందించారు అవినీతికి పాల్పడే వారిని కఠినంగా శిక్షించే వ్యవస్థను ఏర్పాటు చేశారు. రైతులపై భారం పడకుండా శివాజీ అమలుచేసే పన్నుల విధానం ఆధునిక ప్రజాస్వామ్యానికి పునాది అని అంబేద్కర్ భావించారు.అత్యంత శక్తిమంతమైన మొఘల్ సామ్రాజ్యాన్ని శివాజీ ఎదుర్కొన్న తీరు ప్రపంచ యుద్ధ చరిత్రలోనే అద్భుతం. సంఖ్యాబలం తక్కువగా ఉన్నా, భౌగోళిక పరిస్థితులను (కొండలు, అడవులు) ఆయుధాలుగా మార్చుకుని గెరిల్లా యుద్ధ తంత్రంతో మెరుపు దాడులు చేయడం ద్వారా మొఘల్ సైన్యాన్ని బెంబేలెత్తించారు. సుమారు 300 కోటలను నిర్మించి, వాటిని రక్షణ కవచాలుగా మార్చారు. మొఘలుల ఆర్థిక మూలమైన సూరత్ నగరాన్ని రెండుసార్లు ముట్టడించి, ఆ సంపదను స్వరాజ్య నిర్మాణానికి ఉపయోగించారు. విదేశీయుల ముప్పును ముందుగానే పసిగట్టిన శివాజీ, బలమైన నౌకాదళాన్ని నిర్మించి భారత తీర ప్రాంతాన్ని రక్షించారు. ప్రభుత్వాన్ని సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి పర్షియన్ భాషకు బదులుగా మరాఠీ, సంస్కృతం వాడకాన్ని శివాజీ ప్రోత్సహించారు. శత్రువుల మహిళలను కూడా తల్లులుగా గౌరవించిన ఉన్నత సంస్కృతి శివాజీది. 1677లో శివాజీ మహారాజ్ హైదరాబాద్‌ను సందర్శించి అబుల్ హసన్ తానాషాతో సమావేశమయ్యారు. ఇది ఆయన రాజకీయ పరిణతికి నిదర్శనం. పుట్టుక కంటే ప్రతిభ ఆధారంగా వ్యక్తులను ప్రోత్సహించడం, ప్రతిభకు ఉద్యోగ అవకాశాలను అందించడం ద్వారా శివాజీ కుల అడ్డంకులను బద్దలుకొట్టారు. ఆయన పరిపాలన నిష్పాక్షికంగా, న్యాయంగా ఉండేది. మూర్తీభవించిన హిందూ ధర్మానికి, సంస్కృతికి శివాజీ మహారాజ్ ఒక గొప్ప ప్రతీక. సామాజిక పురోగతిలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని అర్థం చేసుకున్న శివాజీ అభ్యాసం, జ్ఞాన వ్యాప్తిని ప్రోత్సహించారు. విద్యా సంస్థలను స్థాపించారు, పండితులను పోషించారు, మేధో వృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని పెంపొందించారు. నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలలో సమాజాల చురుకైన ప్రమేయాన్ని శివాజీ విశ్వసించారు. పాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించారు. తద్వారా పౌరులలో యాజమాన్యం, బాధ్యతాభావాన్ని పెంపొందించారు. చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఘనంగా ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్న నవాబ్పేట్ బిజెపి పార్టీ అధ్యక్షుడు చంద్రకాంత్, కళ్యాణ్ రావు, సార ప్రభాకర్, మహేందర్ రెడ్డి, గణపురం శ్రీనివాస్, పులిమామిడి పాండవ రెడ్డి, నరసింహ చారి, శ్రీకాంత్ రెడ్డి, నవాబుపేట్ లక్ష్మణ్, పాల్గొన్నారు.

## చరిత్రకారులను యువత ఆదర్శంగా తీసుకోవాలి

### కోట్ పల్లి బిజెపి మండల అధ్యక్షులు శివకుమార్



**కోట్ పల్లి ఫిబ్రవరి 19(జనంసాక్షి):** చరిత్రకారుల నుండి యువత మంచిని గ్రహించి ఆదర్శంగా నిలవాలని మండల అధ్యక్షులు శివకుమార్ అన్నారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఛత్రపతి శివాజీ 396వ జయంతి వేడుకలను యువకులు ఘనంగా జరుపుకున్నారు. ఛత్రపతి విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి జయంతి వేడు కలను జరుపుకున్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ లో ఏర్పాటుచేసిన జయంతి వేడుకల్లో బీజేపీ మండల అధ్యక్షులు శివకుమార్ పలువురు యువకులు మాట్లాడుతూ..... యువత వీరుల చరిత్రల నుండి మంచిని గ్రహించి ప్రజలకు సమాజానికి ఉపయోగ కరమైన కార్యక్రమాలను చేపట్టి ఆదర్శంగా నిలవాలన్నా రు. భారత జాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడు ఛత్రపతి శివాజీ మొఘల్ సామ్రాజ్యా కూల్చి హిందు సామ్రా జ్యాన్ని విస్తరింప చేసిన యోధుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కోమటి శ్రీను, బ్రహ్మం, పతంగి పాండు, విజయానంద్, రవి గౌడ్, రాజా గౌడ్, నిఖిల్, రవి, తమ్మల్లి శ్రీను, గుజరి ప్రణయ్,మాల్ రెడ్డి ,కోమటి కృష్ణ ,గుజరి నర్సింలు, సుధీర్,ఛత్రపతి యువజన సంఘం నాయకులు ఆయా గ్రామాల యువకులు పాల్గొన్నారు.

## పార్కుల పారిశుద్ధ్యం పై దృష్టి సారించండి

### మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి



**తాండూరు ఫిబ్రవరి 19(జనంసాక్షి):** పార్కుల పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తాండూర్ పట్టణం వార్డ్ 28లోమున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి మరియు వార్డ్ కౌన్సిలర్ నాగారం మల్లేశంతో కలిసి మార్నింగ్ వాక్ నిర్వహించారు. మార్నింగ్ వాక్ లో వార్డు సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి మాట్లాడుతూ.. వేసవికాలం లో ప్రజలు సేద తీర్చేందుకు పార్కులను ఆహ్లాదకరంగా మార్చాలని సూచించారు. అదేవిధంగా చెత్తాచెదారాన్ని తొలగించాలని అన్నారు. అదేవిధంగా వార్డు లో ఉన్న మురుగు కాలువల శుభ్రం పై ఆరా తీసి వాటిని శుభ్రం తొలగిం చాలని కమిషనర్‌తో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## ఓయూ సీఐను కలిసిన ఓయూ జెఏసి ఛైర్మన్ కొత్తపల్లి తిరుపతి

**సికింద్రాబాద్ (జనంసాక్షి):** ఓయూ పోలీస్ స్టేషన్ నూతన సీఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన మాదగాని మహేష్ గౌడ్ ను ఓయూ జేఏసి చైర్మన్ కొత్తపల్లి తిరుపతి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు సిఐకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల నియంత్రణకు ఎప్పటి కప్పుడు నిఘా పెంచుతూ అసాంఘీయ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేలా ప్రత్యేక చర్యలు చేపడుతామన్నారు. కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు విద్యార్థి నాయకులుగా తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు శ్రీనివాస్, రమేష్, శివాజీ, అరుణ్ పాల్గొన్నారు.




## రెండో రోజూ మరింత ఉత్సాహంగా

## తెలంగాణ పోలీస్ క్రీడోత్సవాలు

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధి సైబరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న 4వ 'తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026' రెండో రోజు గురువారం ఉత్సాహంగా కొనసాగింది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, జోన్లు, కమిషనరేట్లు, ప్రత్యేక దళాలనుంచి వచ్చిన వందలాది మంది పోలీస్



క్రీడాకారులు వివిధ క్రీడా విభాగాల్లో పోటీపడుతూ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు. ప్రధానంగా అథ్లెటిక్స్, వాలీబాల్, కబడ్డీ, టీమ్ ఈవెంట్స్ సహా పలు పోటీల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది సమిష్టిగా పాల్గొన్నారు. మహిళా పోలీస్ సిబ్బంది కూడా ఈ పోలీస్ క్రీడోత్సవాలలో గణనీయంగా పాల్గొంటుండడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, టీమ్ స్పిరిట్ పెంపొందుతాయని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. విభిన్న యూనిట్లమధ్య ఆరోగ్యకర పోటీ వాతావరణం నెలకొని క్రీడా ప్రాంగణంలో మరింత ఉత్సాహభరిత వాతావరణం కనిపించింది. రాష్ట్ర పోలీస్ శాఖలో క్రీడా సంస్కృతిని బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పోటీలు శనివారం వరకూ కొనసాగనున్నాయి.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**నిజాంపేట్ (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ బౌరంపేట్ 295 డివిజన్ లో గురువారం చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా చత్రపతి శివాజీ సేన సమితి సభ్యులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ హాజరై చత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి బైక్ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగామాట్లాడు తూ చత్రపతి శివాజీ మహారాజ్ ఒక దర్శనికుడు, యోధుడు-రాజు మరాఠా సామ్రాజ్య స్థాపకుడు, హిందువి స్వరాజ్యం స్థాపిం చినందుకు ప్రసిద్ది చెందాడు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్వి సురేందర్ రెడ్డి, మురళి యాదవ్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, యువ నాయకులు విష్ణు యాదవ్, చత్రపతి శివాజీ సంఘం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



# ఛత్రపతి శివాజీ మహరాజ్ 396వ జయంతి సందర్భంగా విగ్రహావిష్కరణ మహోత్సవ వేడుకలు



**శామీర్ పేట్, జనవరి 19(జనంసాక్షి):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని మందాయిపల్లిలో కందుకూరి శ్రీకాంత్ గుప్తా ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి పలువురు గౌరవ అతిథుల చేతుల మీదుగా విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్వాహకుల ఆహ్వానం మేరకు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ ,జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ,యూత్ కాంగ్రెస్ నాయకులు నక్క సందీప్ గౌడ్,తదితరులు పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ వీరత్వం, దేశభక్తి,పరిపాలనా దక్షత, యువత ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయ్యాలని పిలుపునిచ్చారు. అనంతరం సమీపంలోని ఆంజ నేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కోడిమెల ఉమా ఆంజనేయులు ,సింగిరెడ్డి మధుసూధన్ రెడ్డి ,అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంకి రమేశ్ , మాజీ ఉప సర్పంచ్ దేవరశెట్టి రాజు ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, డివిజన్ కాంగ్రెస్ నాయకులు బోల్లబోయిన నాగమణి ,సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి ,నానిగళ్ళ హరిగోపాల్ ,రాజబోయిన శ్రీనివాస్ యాదవ్ ,మోత్కుల మల్లేష్ యాదవ్ , , పంబలి అశోక్ , అయ్యన్నగారి లక్ష్మారెడ్డి ,ఇదిగా ళ్ళ యేసుదాస్ ,బాణాల భూపాల్ రెడ్డి ,చింతల మణి దీప్ రెడ్డి , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తంటం రాము , నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్ , మాజీ కౌన్సలర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు,యువకులు, పాల్గొన్నారు.

# సంస్కృతి పరిరక్షణలో శివాజీ సేవలు ఆదర్శం

**జయంతి వేడుకలలో పాల్గొన్న పలువురు నేతలు**



**హయత్ నగర్, (జనంసాక్షి):** ఎల్.బినగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్, హయత్ నగర్, బి.యన్ రెడ్డి నగర్, వనస్థలిపురం డివిజన్‌ల పరిధి లోని శివం హిల్స్ కాలనీ, జడ్జస్ కాలనీ ఫేస్-1, సహారా రోడ్డు, శివాజీ చౌరస్తా హయత్ నగర్, శ్రీ పురం కాలనీ, వనపల్లి శ్రీనివాస్ రెడ్డి నివాసం పైన శివాజీ విగ్రహం వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నర్సింహ్మా రెడ్డి, మొద్దు లచ్చిరెడ్డి, విహెచ్ పి నాయకులు రావినూతల శశిధర్ లు హాజరై, వివిధ కూడళ్లలో మహారాజ్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్ర యువతకు స్ఫూర్తిదాయకమని వారు తెలిపారు. హిందూ స్వరాజ్య స్థాపన కోసం ఆయన చేసిన పోరాటాలు, అచంచల ధైర్యం, అపార శౌర్యం, ధర్మ పరిరక్షణలో చూపిన నాయకత్వం భారత చరిత్రలో చిరస్మరణీయమని వారు కొనియాడారు. శివాజీ మహారాజ్ ఆశయాలు సమాజానికి దిశానిర్దేశం చేస్తాయని, ఆయన చూపిన ధర్మ మార్గంలో నడవడం ప్రతి భారతీయుడి కర్తవ్యమని వారు పిలుపునిచ్చారు. దేశభక్తి, ధైర్యసాహసాలు, హిందూ సంస్కృతి పరిరక్షణలో ఆయన చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శమని వారు తెలిపారు. యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ లోని ఆర్టీసీ కాలనీకి చెందిన సంగిశెట్టి స్వామి కరుణశ్రీ ల కుమారుడు పవన్ రిత్విక్ చత్రపతి శివాజీ వేషాధారణతో ప్రత్యేకంగా అందరినీ ఆకర్షించాడు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కళ్లెం రవీందర్ రెడ్డి, కొత్త రవీందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, వివిధ కాలనీల అధ్యక్షులు కళ్ళెం శంకర్ రెడ్డి, యాస శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణ గుప్తా, మాధవ రెడ్డి, సాయిలు గౌడ్, హరినాథ్, రవీందర్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి, రాజు యాదవ్, కడారి యాదగిరి, రమేష్, వెంకటర మణ గౌడ్, ఎర్ర ప్రేమ్, కాలనీల సంక్షేమ సంఘ సభ్యులు, బిజెపి నాయకులు, శివాజీ అభిమానులు, హిందూ బంధువులు, పాల్గొన్నారు.

# ఆర్‌టిసి డ్రైవర్ పై దాడి చేసిన వారిని శిక్షించాలి

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం డిపో లో ఆర్టీసీ డ్రైవర్ శ్రీశైలం పై నిన్న జరిగిన దాడి డిపో కార్మికులు ఖండించారు. నిన్న సాయంత్రం మాల్ నుంచి ప్రయాణికులతో బస్ స్టేషన్ లోకి వస్తున్న సందర్భంలో రోడ్డు పక్కన బైక్పై వెళ్తున్న ఇద్దరు యువకులు తాగిన మైకంలో కావాలని వచ్చి రాళ్లు కర్రలతో దాడి చేసి తీవ్రంగా శ్రీశైలం ను గాయపరచడం జరిగింది దీనిపై వెంటనే డిపో మేనేజర్ , వారి యాజమాన్యం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది . దాడికి పాల్పడిన యువకులపై కట్టారు కఠిన చర్యలు తీసుకోవాలని సందర్భంగా యాజమాన్యం చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ ఎండి స్పందించి భవిష్యత్తులో ఆర్టీసీ కార్మికులపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా చెప్పారు.



## శివాజీ ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలి

**తింసాన్ పల్లిలో శివాజీ విగ్రహం ఆవిష్కరించిన,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్**



**పెద్దేముల్ (జనంసాక్షి)** :చత్రపతి శివాజీ ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని పెద్దేముల్ మండలం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కోహిర్ శ్రీనివాస్ అన్నారు గురువారం పెద్దేముల్ మండలం తింసాన్ పల్లి గ్రామంలో యువజన సంఘాలు, గ్రామస్తుల ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ జీవిత విశేషాలను వివరించారు. తల్లి జీజాబాయి నేర్పిన చరిత్ర పాటల్లో ధైర్యం ప్రేమ ఆత్మీయత లాంటి సద్గుణాలు అలవర్చుకొని గొప్ప వ్యక్తిగా తన చరిత్రలో తన ఖ్యాతి చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు. శివాజీ జయంతి పురస్కరించుకొని గ్రామానికి చెందిన పి వెంకట్ రెడ్డి గ్రామస్తులు అందరికీ అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షునికి గ్రామ పెద్దలకు, గ్రామ యువకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుల కుటుంబాలకు ఒకేసారి చైర్‌పర్సన్ హోదా



**చేవెళ్ల, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్‌లోని ఎంఆర్‌సీహెచ్ పాఠశాలలో 1992-93 విద్యాసంవత్సరంలో కలిసి చదువుకున్న ఇద్దరు స్నేహితుల కుటుంబాలకు ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలు విశేష గుర్తింపును తీసుకొచ్చాయి. చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా దేవర సమతా వెంకట్ రెడ్డి, మొయినాబాద్ చైర్‌పర్సన్‌గా షాబాద్ సోనియా దర్శన్ ఎన్నికవడంతో అప్పటి సహపాఠులైన దేవర వెంకట్ రెడ్డి, షాబాద్ దర్శన్ కుటుంబాలు ఒకేసారి పట్టణ పాలనలో కీలక స్థానాల్లో నిలిచాయి. విద్యార్థి దశలో ఏర్పడిన స్నేహం ప్రజాసేవ దిశగా కొనసాగడం ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు. ఒకే సమయంలో తమ సతీమణులు చైర్‌పర్సన్ బాధ్యతలు చేపట్టడం మరింత సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా గురువారం చేవెళ్లలో నిర్వహించిన కార్యక్రమంలో చేవెళ్ల, మొయినాబాద్ చైర్‌పర్సన్లతో పాటు 15వ వార్డు కౌన్సిలర్ బండారి శైలజా ఆగిరెడ్డిని శాలువాలతో స్నేహితులు ఘనంగా సన్మానించారు. బండారు శ్రీనివాస్ రెడ్డి, బండారు వెంకటరెడ్డి, తిరుపతి రెడ్డి, మువ్వ అమరేందర్ యాదవ్ తదితర పాత స్నేహితులు అభినందనలు తెలిపారు.

# దోమలో ఉచిత వైద్య శిబిరం

**దోమ సర్పంచ్ శివ కుమార్ రెడ్డి**



**దోమ ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** దోమ గ్రామ సర్పంచ్ మాలి శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సాధన హాస్పిటల్ వారు ఉచిత మెగా వైద్య శిబిరంను దోమ గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్రామ ప్రజలు,వైద్య బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బొంరాస్ పేట,దుద్యాల మండలాల్లో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

- **కొత్తూరులో విగ్రహవిష్కరణ**
- **తుంకిమెట్లలో విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ**

**బొంరాస్ పేట, (జనంసాక్షి):** దుద్యాల,బొంరాస్ పేట మండలాల పరిధిలోని పలు గ్రామాలలో మరాఠా సామ్రాజ్య యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొనిఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కొత్తూరు గ్రామంలో నూతన శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ సాధు పరిషత్ అధ్యక్షుడు శంకర్ స్వామీజీ,రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత బోధిక్ ప్రముఖ్ కూర జయదేవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూర్యకళ,పంచాయతీ కార్యదర్శి మహేశ్వరి,గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు. తుంకీమెట్ల గ్రామంలో నూతన శివాజీ ఏర్పాటుకు సంబంధించి యువకులు భూమి పూజ నిర్వహించారు. చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణంలో ఎస్వీఎస్ హాస్పిటల్ సౌజన్యంతో మైత్రి సేవా ఫౌండేషన్ చైర్మన్ ఆలమయ్య నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య,రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీరేశలింగం,మైత్రి సేవా ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. గురువారం సాయంత్రం ఆయా గ్రామాలలో కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా శివాజీ మహారాజ్ శోభాయాత్ర జరిగింది.



## డిజిబుల్ హోం అనాథ ఆశ్రమంకు కౌన్సిలర్ అజయ్ కుమార్ లక్ష రూపాయల ఆర్థిక సహాయం



**శామీర్ పేట (జనంసాక్షి) :** జగన్ గూడాలోని డిజిబుల్ హోమ్ లోని అనాథ పిల్లలని చూసి చలించిపోయి వాళ్లకి అండగా నిలబడతానని అన్నట్టుగానే ఒక లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించారు. గురువారం రోజు బిఆర్ఎస్ పార్టీ 22 వార్డ్ కౌన్సిలర్ అజయ్ ఆర్థిక సహాయం అంద జేశారు.ఈ కార్యక్రమంలో మూడు చింతల పల్లి మున్సిపల్ చైర్మన్ జామ్ రవి . 6 వ వార్డ్ కౌన్సిలర్ నీరజ్ గౌడ్,7 వ వార్డ్ కౌన్సిలర్ నవీన్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అనిల్ రెడ్డి, ఆదర్శ్ పల్లి మాజీ సర్పంచ్ నరసింహ, లత నరసింహారెడ్డి, మూడు చింతలపల్లిపార్టీ ప్రెసిడెంట్ యాదగిరి, మాజీ వార్డ్ నెంబర్ వెంకటేష్,సురేష్ గౌడ్ నవీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

**షాబాద్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** అనుమానస్పదంగా వ్యక్తి ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గురువారం షాబాద్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపిన సమాచారం మేరకు మం డల పరిధిలోని మక్తగూడెం కు చెందిన కాశవోళ్ల మహేందర్ (37) సదరు గ్రామం ఐతాబాద్ లో గల ఒక ప్రైవేటు కంపెనీలో విధులు నిర్వహిస్తూ ఉండగా గురువారం ఉదయం ఇంటి నుండి బయలుదేరిన మహేందర్ 11 గంటల సమయంలో ఐతాబాద్ లోని ఒక ఇంట్లో ఉరివేసుకొని మృతి చెంది నట్లు సమాచారం అందగా వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలిస్తున్న క్రమంలో మృతుని తండ్రి తెలిపిన సమాచారం గత సంవత్సరం నుండి ఒక మహిళతో సంబంధం పెట్టుకొని ఒక ఇంట్లో అద్దెకు ఉంటున్నాడని తెలిపి, మహిళపై అనుమానం వ్యక్తం చేస్తూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు షాబాద్ పోలీసులు తెలిపారు.

## యువతకు శివాజీ ఆదర్శప్రాయుడు

- చర్లపల్లిలో ఘనంగా 396వ జయంతి వేడుకలు
- పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి



**కాప్రా, (జనంసాక్షి) :** ఛత్రపతి శివాజీ మహారాజు ధైర్యసాహసాలు, ఆయన పోరాట పటిమ నేటి యువతకు ఆదర్శనీయమని ఏఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని మణిపాల్ రెడ్డి అన్నారు. గురువారం చర్లపల్లి డివిజన్ గణేష్ టెంపుల్ కమాన్ వద్ద కంచర్ల రాజు ఆధ్వర్యంలో శివాజీ 396వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాయకులు శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ పావని మాట్లాడు తూ.. తన రాజ్యంలో ప్రజలకు ఎలాంటి కష్టాలు కలగకుండా, స్త్రీలకు గౌరవం ఇస్తూ సుభిక్షమైన పాలన అందించిన గొప్ప పాలకుడు శివాజీ అని కొనియాడారు. ఆయన చూపిన ధర్మ మార్గంలో నడవడం మనందరి బాధ్యత అని, శివాజీ చరిత్ర భావి తరాలకు నిరంతర స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ఐలా వైస్ చైర్మన్ తాటి శ్రీనివాస్, వివిధ పార్టీల నేతలు నేమూరి మహేష్ గౌడ్, గిరిబాబు, మునిగంటి రాంప్రదీప్, నాథం, నార్సింగ్ రావు, కనుకుల రజినీకాంత్ రెడ్డి, జాన్ రెడ్డి పాల్గొన్నారు. కమిటీ సభ్యులు కర్నెర్ల రాజు, తిలకన్, మధుగౌడ్, భల్వంత్ రెడ్డి, ఆనంద్, సుదర్శన్ గౌడ్, సంగమేష్, హన్మంత్, మూర్తినాయుడు, సబిత మరియు స్థానిక కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని శివాజీ మహారాజుకు నీరాజనాలు అర్పించారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**తలకొండపల్లి ఫిబ్రవరి 19(జనంసాక్షి):** తలకొండపల్లి మండల కేంద్రంలో జై శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.జయంతి సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.సాయంత్రం తలకొండపల్లి పట్టణంలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు శోభయాత్రను నిర్వహించారు.అనంతరం పలువు రు నాయకు లు మాట్లాడుతూ..భారతీయ పరాక్రమానికి ధైర్యసాహసాల కు నిలువుటద్దం స్వరాజ్య స్థాపకుడు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శేఖర్ యాదవ్, మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్,శానమోని పాండు,లలిత జ్యోతయ్య,పంచాయతీ కార్యదర్శి సత్యం,రాజురెడ్డి,నుకం వెంకటయ్య, విజయ్, మల్లేష్ యాదవ్,పెరుమాళ్ళ రాజు,పద్మ విఠల్,గణేష్ గౌడ్,డిల్లీ కృష్ణ,దుగ్గాపురం బాలకృష్ణ,గణేష్ గౌడ్,ఈసరి శ్రీకాంత్,జైశ్రీరామ్ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్,పద్మ అనిల్,నుకం రమేష్,పద్మ గణేష్, ఈసరి శేఖర్,బాలకృష్ణ,గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## శివాజీ స్ఫూర్తితో హిందూ సంప్రదాయాలను కాపాడాలి

### కబడ్డీ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**కొందుర్గు (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలో క్రీడా ఉత్సాహం వెల్లివిరిసింది. ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్ స్థానిక యువతలో కొత్త ఉత్తేజాన్ని నింపింది. ఈ క్రీడా సంబరానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమ ప్రారంభంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శివాజీ చూపిన ధైర్యం, దేశభక్తి నేటి యువతకు దిక్సూచి అని కొనియాడారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని, కబడ్డీ పోటీలను అధికారికంగా ప్రారంభించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన జట్లు ఈ టోర్నమెం ట్‌లో తమ సత్తా చాటలని కోరారు. క్రీడాకారులు మైదానంలో చూపిస్తున్న ప్రతిభను ఎమ్మెల్సీ ప్రత్యేకంగా అభినందించారు. సందర్భోచితంగా ప్రసంగిస్తూ, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి యువతకు కీలక సందేశాన్ని ఇచ్చారు. సంప్రదాయ రక్షణ ఛత్రపతి శివాజీని స్ఫూర్తిగా తీసుకుని యువత మన హిందూ సంప్రదాయాలను సంస్కృతిని కాపాడుకోవాలి. ధర్మ రక్షణలో యువత పాత్ర కీలకం అని ఆయన ఉద్ఘాటించారు. క్రీడలు కేవలం వినోదం కోసం మాత్రమే కాదని, అవి శారీరక దృఢత్వానికి మరియు మానసిక ఉల్లాసానికి అవసరమని పేర్కొన్నారు. గ్రామీణ క్రీడలకు పూర్వవైభవం తీసుకురావడంలో ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. ఈ వేడుకలో ఛత్రపతి శివాజీ యూత్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో క్రీడాకారులు మరియు క్రీడాభిమానులు పాల్గొని సందడి చేశారు.



### సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్

## 24వ ఆవిర్భావ దినోత్సవం

### నార్సింగ్ ట్రాక్‌పై సైకిల్ ర్యాలీ



**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ 24వ ఫౌండేషన్ డే వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నార్సింగ్ సైకిల్ ట్రాక్ వద్ద భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, ఫిట్‌నెస్ ప్రాముఖ్యత, రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని, ర్యాలీకి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన స్వయంగా సైకిల్ తొక్కుతూ పోలీసు సిబ్బంది, విద్యా ర్థులను ఉత్సాహపరిచారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వా మ్యం కీలకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సుమారు రెండు కిలోమీ టర్ల మేర సాగిన ఈ ర్యాలీలో డీసీపీ రితురాజ్, శేర్లింగంపల్లి డీసీపీ చింత మనేని శ్రీనివాస్, ట్రాఫిక్ నార్సింగ్ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "సైబరాబాద్ సురక్షితంగా, శాంతియుతంగా ఉండాలి" అనే నినాదాలతో ర్యాలీ మార్మోగింది. పాల్గొన్న విద్యార్థులు సైకిల్ తొక్కుతూ పాటలు పాడి, నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని ఉత్సాహ భరితంగా మార్చారు.

## నార్సింగిలో మైనర్ బాలిక పై అత్యాచారం

### ఇద్దరు అరెస్ట్, మరొకరు పరారీలో

**రాజేంద్రనగర్, (జనంసాక్షి):** 16 ఏళ్ల మైనర్ బాలిక కు మత్తు పదార్థాలు ఇచ్చి సామూహిక అత్యాచారానికి గురిచేసిన ఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. ఈ కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేయగా, మరో మైనర్ నిందితుడు పరారీలో ఉన్నాడు. నార్సింగ్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి ప్రకారం, గండిపేట మండలం పుప్పాలగూడ ప్రాంతంలో అమ్మమ్మ వద్ద ఉంటూ చదువుకుంటున్న బాలిక ఈ నెల 7వ తేదీన చార్మినార్ వద్దకు షాపింగ్ కోసం వెళ్లింది. అక్కడ ఆమెకు 16 ఏళ్ల ఓ బాలుడితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం ఫోన్ సంభాషణల ద్వారా కొనసాగింది. ఈ నెల 16వ తేదీన ఇంట్లో చెప్పకుం డా మళ్లీ చార్మినార్‌కు వెళ్లిన బాలిక, ఆ బాలుడితో కలిసి తిరిగింది. రాత్రి సమయంలో అతను తన ఇద్దరు స్నేహితులకు బాలిక విషయం తెలియజేయడంతో ముగ్గురు కలిసి ఆమెను ఆటోలో చెంగిచెర్ల డబుల్ బెడ్రూం ఇళ్ల వద్దకు తీసుకెళ్లారు. అక్కడ బెదిరించి మత్తు పదార్థాలు ఇచ్చి ఆమెపై సామూహిక అత్యాచారం చేశారు. ఆ రోజే ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతూ వెతికినా ఫలితం లేకపోవడంతో నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసు లు దర్యాప్తు చేపట్టి చెంగిచెర్ల ప్రాంతంలో బాలికను గుర్తించి రక్షించారు. అనంతరం ఆమెను వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి తరలిం చారు. ఈ ఘటనలో మైనర్ బాలుడితో పాటు ఇమ్రాన్ అనే నిందితుడిని అదుపులోకి తీసుకుని న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. ఇమ్రాన్‌పై పలు పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నట్లు సమాచారం. మరో మైనర్ నిందితుడు పరారీలో ఉండగా, అతడి కోసం పోలీసులు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ కేసుపై మరింత దర్యాప్తు కొనసాగుతోందని ఇన్స్పెక్టర్ తెలిపారు.

## తప్పుడు మరణ ధృవపత్రంతో భూకబ్జా

### ఫిర్యాదుతో నిందితుడు అరెస్ట్



**బోడుప్పల (జనంసాక్షి):** తప్పుడు మరణ ధృవపత్రం సృష్టించి భూ కబ్జాకు పాల్పడిన ఘటన బోడుప్పల్ వెలుగులోకి వచ్చింది.తోక గోపాల్ మేడిపల్లి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం ఆయన తల్లి బోడుప్పల్ పరిధిలోని సర్వే నంబర్లు 56,57లోని ప్లాట్ నం.2 310 చదరపు గజాల స్థలంను 2001లో రిజిస్టర్డ్ సేల్ డీడ్ ద్వారా కొనుగోలు చేసినట్లు తెలిపారు.దీనిని 2025 సంవత్సరంలో శ్రీహరి అనే వ్యక్తి యశోద జీవించి ఉన్నప్ప టికి ఆమె మరణించిందని తప్పుడు మరణ ధృవపత్రం లీగల్ హెయిర్ సర్టిఫి కెట్‌లు సృష్టించి పాచునూరి గీత ద్వారా తప్పుడు జీపీఏను కాచాటి శ్రీహరి పేరిట ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నమోదు చేయిం చారు.అదే స్థలాన్ని బోడుప్పల్ నగరానికి చెందిన సునితకు అమ్మినట్లు పోలీసులు గుర్తించారు.నిందితుడు కాచాటి శ్రీహరిని మేడిపల్లి పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా జ్యుడీషియల్ కస్టడీకి రిమాండ్ చేశారు.

# కమనీయం...రమనీయం... రుక్మిణి విఠల్ల కళ్యాణం



- కనులారా వీక్షించి తరించిన భక్తకోటి జనసంద్రం
- భక్తి పారవశంతో తరలి వచ్చినా పట్టణ ప్రజలు
- ఆలయంలో ఆధ్యాత్మిక శోభ

**తాండూరు ఫిబ్రవరి 19(జనంసాక్షి):** శ్రీ పాండురంగ రుక్మిణిల కళ్యాణం కమనీయం రమనీయంగా ఆధ్యాత్మిక శోభ నెలకుంది. గురువారం తాండూరు పట్టణం శివాజీచౌక్, మల్ రెడ్డి పల్లి రోడ్ మార్గంలో కోలుదీరిన శ్రీ పాండురంగస్వామి ఆలయ 31వ వార్షి కోత్సవం సందర్భంగా ఆలయంలో ఉదయం 5 గంటలకు నాగరాజు ఆర్చకుల ఆధ్వర్యములో అద్యామిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి చేవెళ్ల మల్కారంకు చెందిన విశ్వామిత్ర తపోభూమి ఆశ్రమ భక్త సురేష్ హాజరయ్యారు. ఉదయం 5 గంటలకు స్వామి వారి మేలుకొలుపు 6 గంటలకు వినాయక, శ్రీ పాండురంగ, రుక్మిణి, నవగ్రహ, శ్రీ హనుమాన్, నాగలిం గేశ్వర, ఆదిశేషుల అభిషేకం ఉదయం 9 గంటలకు శ్రీ విష్ణు సహస్రనామ జపయజ్ఞము నిర్వహించారు. అదేవిధంగా ఉదయం 11గంటలకు శ్రీ రుక్మిణి విఠల్ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. అదేవిధంగా సాయంత్రం 5గంట లకు పల్లకి సేవ భక్తి శ్రద్ధలతో కోనసాగించారు. ఆలయ ధర్మకర్తలు ఎక్మాయి మేడిశెట్టి జగన్నాథం చంద్రకళ కుటుంబ సభ్యులు ఆద్వర్యంలో అద్యామిక కార్యక్రమాలు చెపట్టా రు. పల్లకి సేవలు భజనలు సంకీర్తనలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుం ది. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులను దృష్టిలో పెట్టుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు వేదమంత్రాలు పటిస్తూ తీర్థప్రసాదాలు అందజేస్తూ పాండురంగ స్వామి గొప్పకు పాత్రులు కావాలని ఆశీర్వదించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ అర్చకులు, శ్రీ పాండురంగ దేవాలయ భక్త బృందం, గాయత్రీ మహిళా భక్త బృందం,శ్రీ గీతా సత్సంగ్ భక్త బృందం,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



# కృషినగర్ కాలనీ అభివృద్ధికి సహకరిస్తా...
# తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** మియాపూర్ డివిజన్ పరిధి కృషినగర్ కాలనీలో మౌలిక సదుపాయాలను కల్పించడం ద్వారా కాలనీ అభివృద్ధికి సహకరిస్తానని మియాపూర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై కృషి నగర్ కాలనీ వాసులు ఉప్పలపాటి శ్రీకాంత్ ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ... మియాపూర్ డివిజన్ పరిధిలోని కృషి నగర్ కాలనీ వాసులు కాలనీలో గల సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై తమను కలవడం జరిగిందని, తనదృష్టికి తీసుకువచ్చిన సమస్యలను, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసాను వ్యక్తం చేశారు. దీనికి తోడు రాష్ట్ర ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ సహకారంతో కాలనీలో నెలకొన్న వివిధ సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని, అసంపూర్తిగా మిగిలి పోయిన యూజిడి పనులను, సీసీరోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని, మంజీర తాగునీటి వసతిని మెరుగు పరుస్తామని తెలిపారు, కాలనీలో దశలవారిగా అన్ని పనులు పూర్తిచేసి చేయిస్తానని కాలనీవాసులకు హామీని ఇచ్చారు. కృషినగర్ కాలనీలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని, తద్వారా కాలనీ ప్రజలకు మరిన్ని మెరుగైన వసతులు అందినట్లేనని ఉప్పలపాటి అభిప్రాయపడ్డారు. మియాపూర్ డివిజన్ ప్రజలకు అన్నివేళల్లో అందుబాటులో ఉండడం జరుగుతుందని, డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కృషినగర్ కాలనీ వాసులు వంశీ కృష్ణ రెడ్డి, పాపి రెడ్డి, చంద్ర ఓబుల్ రెడ్డి, శ్రీనివాస్, సురేష్ రెడ్డి, రామాకృష్ణ రాజు, కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# మూసీ పేరుతో వేధింపులు ఆపాలి
## రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి19 (జనంసాక్షి):** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టు కోసం భూసేకరణపై బీఆర్ఎస్ నేత పి. కార్తీక్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కిస్మత్పూర్‌లో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, నది పరివాహక ప్రాంతానికి ఎఫ్ఎల్ నోటీసులు ఇవ్వడం తప్పని అన్నారు. చెరువులు, కుంటలకు మాత్రమే ఎఫ్ఎల్ ఉంటుందని, నదులకు వరద స్థాయిలు (ఫ్లడ్ లెవల్స్) ఉంటాయని స్పష్టం చేశారు. భూసేకరణ పేరుతో పేదలను ఇబ్బందులకు గురిచేయొద్దని, మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ముందు మూసీ నదిని శుద్ధి చేసి చూపించాలని సవాల్ చేశారు. ఒకే ప్రాజెక్టుకు మూడు ప్రాంతాల్లో మూడు రకాల నోటీసులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. అవసరమైతే కోర్టులను ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఇక అధికారులు మాత్రం భూసేకరణ పారదర్శకంగా జరుగుతోందని, ప్రజల అభ్యంతరాలను పరిశీలించి తగిన న్యాయం చేస్తామని తెలిపారు. ప్రాజెక్టు పూర్తయితే మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు రావులకోళ్ళ నాగరాజ్, మద్దెల ప్రేమ్ గౌడ్, గ్రామ పెద్దలు, వివిధ ప్రజలు బీఆర్ఎస్ నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు.

# సొంత నిధులతో సిసి రోడ్డు వేయించిన బండి రమ్య సతీష్ గౌడ్



**బోడుప్పల్ (జనంసాక్షి):** జిహెచ్ఎంసి బోడుప్పల్ సర్కిల్ మేడిపల్లి డివిజన్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు మేడిపల్లి డివిజన్ గణేష్ నగర్ కాలనీలో ఉన్న శ్రీ సాయి గ్రాండ్ హోమ్స్ అపార్ట్మెంట్స్ వద్ద మాజీ కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ స్వంత నిధులతో సుమారు 100 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..పలు కాలనీల అభివృద్ధి కోసం ప్రజల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధంగా సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి గ్రాండ్ హోమ్స్ భాగ్యలక్ష్మి అపార్ట్మెంట్స్ అధ్యక్షులు నవ్య, ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్, కోశాధికారి భార్గవ్, స్థానిక నాయకులు శేఖర్ పల్లపు తదితరులు పాల్గొన్నారు. కాలనీ వాసులు రోడ్డు నిర్మాణానికి సహకరించిన మాజీ కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# ధైర్యానికి ప్రతీక - స్వరాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ
## హైందవ ధర్మ పరిరక్షకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్
## జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి

**ఆమనగల్ ఫిబ్రవరి19(జనంసాక్షి):** భారతమాత ముద్దుబిడ్డ మరఠాల స్వరాజ్య స్థాపన కోసం పోరాడి ప్రాణాలు సైతం అర్పించిన గొప్ప యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని జాతీయ బిసి మాజీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. ఆమనగల్ పట్టణంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి పురస్కరించుకొని అరెకటిక సంఘం అధ్యక్షుడు కామ్లేకర్ సుభాష్ ఆధ్వర్యంలో శివాజీ విగ్రహానికి పులామాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైందవ ధర్మ పరిరక్షణ కోసం శివాజీ మహారాజ్ చూపిన ధైర్య సాహసాలు, మంచితనం ధర్మస్థాపనకై చేసిన పోరాటం ఎంతో మందికి ఆదర్శం అని కొనియాడారు. మొగల్ చక్రవర్తుల సామ్రాజ్యాలను ఒక్కొక్కటిగా ఆక్రమిస్తూ హిందూ స్వరాజ్య స్థాపనకై కృషి చేసిన గొప్ప యుగపురుషుడని పేర్కొన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి హైందవ వాది కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపాలిటీ చెర్మెన్ నేనావత్ పత్య నాయక్. కౌన్సిలర్లు వెంకటయ్య,ఎర్రవోలు మహేష్,దుడ్డు ఆంజనేయులు,ఏనుముల రమేష్,పుల్లరెడ్డి శ్రీశైలం,శివాజీ పరివార్ సబ్యులు అరెకటిక సంఘం నాయకులు,ఏబీవీపీ,బీజేపీ నాయకులు, పాల్గొన్నారు.

